నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, మంగళవారం 19 మార్చి 2024 | MAHABUBNAGAR NARAYANPET

### తాగునీటి సమస్య రాకుండా చర్యలు..



నల్లమలఅ డవిలోసహ జంగా ఉండే నీటి వనరులు వేస విలోఎం డిపోయాయి. దీంతో వన్యప్రాణులకు నీటి సమస్య లేకుండా కావాల్సినఅ న్ని చర్యలు చేపడుతున్నాం. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో మొత్తం 1100పైగా సాసర్‌పిట్లు, సోలార్ బోర్లు, కుంటలు ఉన్నాయి. అందులో ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా నీటి వసతి కల్పిస్తున్నాం. వన్యప్రాణులు ఎక్కడ ఎక్కువగాసం చరిస్తు ఉంటాయో అక్కడ వసతులు కల్పిస్తున్నాం. వేసవిలోవన్య ప్రాణులశరీ రంలో ఉప్పుశాతం తగ్గిపోతుంది. దీంతో సాసర్‌పిట్ల వద్ద మట్టితో కలిపి ఉప్పును ఉంచుతున్నాం. ఉప్పు, మట్టిని ముద్దగా చేసి సాసర్‌పిట్ల పక్కన ఉంచుతున్నాం. సాసర్‌ఫిట్ల వద్ద రెగ్యులర్‌గా జంతువులు వచ్చి నీళ్లు తాగి వెళ్తున్నాయి. వేసవిలోఅ వసరమైన ప్రదేశాల్లో నీటి వనరులు కల్పించి వన్యప్రాణులను కాపాడుకునేందుకుకా వాల్సిన అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం.

*- రోహిత్‌గోపిడి, డీఎఫ్‌వో, నాగర్‌కర్నూల్ జిల్లా*

- నల్లమలలో సాసర్‌పిట్ల ఏర్పాట్లు
- అడవి ప్రాంతంలో వెయ్యికిపైగా నిర్మాణం
- 36 సోలార్ పంపుసెట్లు, 80 ట్యాంకులతో నీటి సరఫరా
- వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు
- వేసవిలో జంతువులు మైదాన ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు



సాసర్‌పిట్‌లో నీళ్లు తాగుతున్న వన్యప్రాణులు

# దాహం తీరేలా..



సాసర్‌పిట్‌లో నీటిని నింపుతున్న సిబ్బంది

అచ్చంపేట, మార్చి 18 : అమ్రాబాద్ టైగర్ రిజర్వు అనేక జీవ జాతులు, వృక్షాలు, జంతుజాలంతో గొప్ప జీవ వైవిధ్యాన్ని కలిగి ఉన్నది. ఈ ప్రాంతం పులులకు నిలయం. లోతైన లోయలు, కనుమలు కలిగిన నల్లమల టైగర్ రిజర్వ్‌లో కొండ భూభాగం కృష్ణానది పరీవాహక ప్రాంతంగా ఉన్నది. నల్లమల అటవీప్రాంతం 2,611.4 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. దట్టమైన అడవిలోని వన్యప్రాణులు తాగునీటి కోసం తండ్లాడే పరిస్థితులు దాపురించాయి. వేసవిలో వాగులు, బావులు, వంకలు ఎండిపోయాయి. అడవి ప్రాంతంలో ఉండే నీటి వనరులు, చెలిమెలు, వాగులు వంటి నీటి వనరులు ఎండిపోవడంతో వన్యప్రాణులు తాగునీటి కోసం ఇబ్బందిపడే పరిస్థితులు దాపురించాయి. ఈ కారణంగానే వేసవిలో వన్యప్రాణులు మైదాన ప్రాంతాలకు వస్తుంటాయి. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సారి కూడా వేసవిలో అడవిలోని జీవాల నీటి గోస తీర్చేందుకు అటవీశాఖ అధికారులు తక్షణ చర్యలు ప్రారంభించారు. ఇప్పటికే ఆయా చోట్ల వన్యప్రాణులకు అనుకూలంగా ఉండే ప్రాంతాల్లో 1,150 వరకు సాసర్‌పిట్లు ఉన్నాయి. వాటిలో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించడమే కాకుండా సమీప ప్రాంతాల్లో సహజ సిద్ధమైన నీటి వనరులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన ప్రాంతాల్లో 36 సోలార్‌పంపు సెంట్లు ఏర్పాటు చేశారు. మద్దిమడుగు, అమ్రాబాద్, మన్ననూర్, చారగొండ రేంజ్ పరిధిలో సోలార్ ద్వారా బోర్లు వేయించి నీటి వసతి కల్పించారు. సహజ సిద్ధమైన నీటి వనరులు ఉండే ప్రాంతాల్లో సోలార్ ద్వారా బోర్లువేసి గుంటలను నింపుతున్నారు. వన్యప్రాణులకు అవసరమైన పచ్చికను పెంచడంతోపాటు నీటి వనరులైన కుంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నారు.



నీటిని తాగుతున్న వన్యప్రాణి

అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టులో పులుల సంఖ్య, మాంసాహార జంతువుల సంఖ్య గణనీయంగా పెరిగాయి. వన్యప్రాణులకు ఆహారం, నీటి కొరత లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నల్లమల అటవీప్రాంతంలో జింకలు, దుప్పులు, అడవిపందులు, కుందేళ్లు ఇతర శాఖాహార జంతువులు అధికంగా ఉన్నాయి. వానకాలంలో అయితే అడవిలో ఎక్కడ పడితే అక్కడ నీళ్లు పుష్కలంగా ఉంటాయి. వన్యప్రాణులకు నీటి సమస్య ఉండదు. వేసవిలో ఎండల తీవ్రతకు అడవి ఆకురాల్చి మైదానంగా కనిపిస్తుంది. నీటి వనరులైన కుంటలు, వాగులు ఎండిపోయాయి. దీంతో వన్యప్రాణులు నిత్యం నీళ్లు తాగే వనరులు ఎండిపోవడంతో నీళ్ల కోసం బయటకు వస్తుంటాయి. దీనివల్ల వన్యప్రాణులకు ప్రమాదం నెలకొంది. దీంతో అటవీశాఖ అధికారులు వర్షాకాలంలో ఉండే ప్రధాన నీటి వనరులు వన్యప్రాణులు ఎక్కువగా పర్యటించే ప్రాంతాల్లో ఎండిపోయిన కుంటలు, వాగుల్లో నీళ్లను నింపుతున్నారు. వాగులు, కుంటల వద్ద సోలార్ బోర్లు వేసి వాటిని నింపుతున్నారు. దీంతో వన్యప్రాణులు నీళ్ల కోసం ఇబ్బందులు పడకుండా నిత్యం ఎక్కడ నీళ్లు తాగుతాయో అక్కడే నీటి సౌకర్యం కల్పించడం వల్ల జంతువులు బయటకు రావడానికి అవకాశం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, చిత్రంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# బలమైన అభ్యర్థిగా బహుజన నేత

- గులాబీ పార్టీలోకి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్
- ఇక కారు గుర్తుపై కందనూలు బరిలో..
- బీజేపీ కుయుక్తులకు దీటుగా బదులు
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మరింత బలం
- పార్టీ శ్రేణులు, దళిత నేతల్లో జోష్

నాగర్‌కర్నూల్, మార్చి 18 (నమస్తే తెలంగాణ) : ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పార్లమెంట్‌లో అడుగుపెట్టేందుకు భారమైన ఏనుగు అంబారీని వీడి మరింత వేగంగా చేరేందుకు కారెక్కారు. బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో సోమవారం గులాబీ దండులో భాగమయ్యారు. బహుజన వాదాన్ని బలోపేతం చేసేందుకు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ వేస్తున్న అడుగులను కాషాయపార్టీ అడ్డుకోవడంతో దీటుగా బదులిస్తూ ఆర్‌ఎస్పీ బీఆర్‌ఎస్‌లో చేరడంతో ఆయన వర్గీయులతోపాటు బీఆర్‌ఎస్ శ్రేణుల్లోనూ జోష్ నెలకొన్నది.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఎస్పీ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్‌ఎస్ తరపున పోటీ చేసేందుకు ఆర్‌ఎస్ ప్రవీణ్ సిద్ధమయ్యారు. అయితే కాషాయం పార్టీ బీఆర్‌ఎస్–బీఎస్పీ పొత్తును భగ్నం చేసేలా కుట్రలకు పాల్పడింది. తెలంగాణలో దళిత, బహుజన వాదానికి గులాబీ పార్టీ తోడుగా నిలవడాన్ని ఆ పార్టీ జీర్ణించుకోలేకపోయింది. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్‌ఎస్‌ను బలహీనం చేసే కుట్రలో భాగంగా కమలం పార్టీ పొత్తుకు అడ్డురాగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ దీటుగా బదులిచ్చారు. గత రెండు రోజుల కిందట బీఎస్పీ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బీఎస్పీలో తనకు అండగా నిలిచిన శ్రేణులతోపాటుగా స్వేరో, దళితులు, మేధావులు, పలు ప్రజాసంఘాల నేతలతో సమావేశమయ్యారు. రాబోయే కాలంలో దళిత బహుజన వాదానికి సవాల్ ఎదురుకానున్నది. దీన్ని ముందే గుర్తించిన ఆయన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో చర్చించి తన అనుయాయుల సలహాలు, సూచనలతో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ పరిణామంతో ఆయా పార్టీలకు ఒక్కసారిగా చెక్ పెట్టినట్లయ్యింది. కేసీఆర్, ఆర్‌ఎస్పీ చాణక్యంతో కాంగ్రెస్, బీజేపీల్లో అయోమయం నెలకొంది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఇకపై ఆర్‌ఎస్ ప్రవీణ్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారు. ఈ నిర్ణయంతో నాగర్‌కర్నూల్‌తోపాటు రాష్ట్రంలోనూ బీఆర్‌ఎస్‌కు మరింత అదనపు బలం తోడు కానున్నది. దళిత బహుజన వాదులంతా కేసీఆర్, ఆర్‌ఎస్పీ నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. పార్లమెంట్‌లాంటి దేశ అత్యున్నత సభలో బహుజన మేధావి ఆర్‌ఎస్పీ ఉంటే ఎంతో మేలు జరుగుతుందని విశ్వసిస్తున్నారు. కాగా కారు గుర్తు పోటీలో ఉండదేమోనని భావించిన బీఆర్‌ఎస్ శ్రేణులకు ఆర్‌ఎస్పీ చేరిక కొత్త జోష్ నింపింది. తమ పార్టీ అభ్యర్థిగా ఆర్‌ఎస్పీని స్వాగతిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కంటే బలమైన అభ్యర్థిగా గులాబీ పార్టీ నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్ నిలువబోతున్నారు. రాష్ట్రస్థాయిలో పేరున్న ఆర్‌ఎస్పీ నాగర్‌కర్నూల్ బరిలో నిలవడంతో ఆయన అభిమానులు, స్వేరో బలగం, దళిత బహుజన ప్రజా సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని ఆర్‌ఎస్పీని ప్రశంసిస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో కారు పార్టీ బలంగా ఉండడం, ఎంతో పేరున్న ఆర్‌ఎస్పీ పోటీ చేయడంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాన్ని బీఆర్‌ఎస్ తిరిగి కైవసం చేసుకోనుందనే ఆనందం గులాబీ శ్రేణుల్లో నెలకొన్నది.

## యువకుడి ఆత్మహత్య

జడ్చర్ల టౌన్, మార్చి 18 : ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని పోలేపల్లిలో చోటుచేసుకున్నది. జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి కథనం ప్రకారం మండలంలోని పోలేపల్లికి చెందిన జనార్దన్(30) పోలేపల్లి సెజ్‌లోని హెటిరోఫార్మా కంపెనీలో ఉద్యోగి. గత కొన్ని నెలలుగా ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌కు అలవాటుపడ్డాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం చేసిన అప్పులను తీర్చలేక మనస్తాపంతో ఆదివారం రాత్రి తన ఇంట్లోనే ఇనుప పైపునకు వైర్‌తో గొంతుకు చుట్టుకొని ఉరేసుకున్నాడు. దీన్ని గుర్తించి కుటుంబసభ్యులు సోమవారం జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.




బైక్‌ను విడుదల చేస్తున్న అశ్విని హీరో షోరూంమే నేజర్లు

## మార్కెట్లోకి హీరో ఎక్స్‌ట్రీమ్ 125ఆర్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 18 : వినియోగదారుల కోసం అధునాతన టెక్నాలజీతో కూడిన హీరో ఎక్స్‌ట్రీమ్ 125ఆర్ బైక్‌ను విడుదల చేశారు. పట్టణంలోని అశ్విని బైక్ షోరూం నిర్వాహకులు సోమవారం బైక్‌ను ప్రముఖ బైక్ మెకానిక్ సంఘం ప్రెసిడెంట్లు సిద్దేశ్వర్, బాలరాజు విడుదల చేశారు. షోరూం మేనేజర్లు అజీం, రాజశేఖర్ మాట్లాడుతూ ఈ బైక్‌కు అన్ని ఎల్‌ఈడీ బల్బులు అమర్చినట్లు, ఇది స్పోర్ట్స్ బాడీ డిజైన్స్‌తో ప్రోగ్రాం ఫ్యూయల్ ఇండక్షన్, బాలన్సర్ టెక్నాలజీ కలిగిన ఇంజిన్ ఉందన్నారు. 0 నుంచి 60 కి.మీ. వేగం కేవలం 5.9 నిమిషాలలో అందుకుంటుందని, ఫుల్లీ డిజిటల్ మీటర్‌తోపాటు బ్లూ టూత్ కనెక్టివిటీ, మొబైల్ చార్జింగ్, ప్రొజెక్టెడ్ ఎల్‌ఈడీ హెడ్ ల్యాంప్, ఏబీఎస్ టెక్నాలజీ లాంటి ఎన్నో అధునాతన ప్రత్యేకతలు ఈ బైక్‌లో ఉన్నాయని, ఇది మూడు రంగుల్లో లభ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో శ్రీరామ్ చిట్స్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ మధుసూదన్‌రావు,విని యోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాల్వల ద్వారా సాగు నీరందించాలి

- కోయిల్‌సాగర్ ఈఈతో రైతుల వాగ్వాదం

దేవరకద్ర, మార్చి 18 : మండలంలోని కోయిల్‌సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలని సోమవారం రైతులు ప్రాజెక్ట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ఎనిమిది రోజుల కిందట కుడి కాల్వ ద్వారా నీటిని విడుదల చేశారు. అయితే, బుధవారం వరకు నీటిని విడుదల చేయాల్సి ఉండగా.. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సోమవారం మధ్యాహ్నమే నిలినివేశారు. దీంతో రైతులు ప్రాజెక్ట్ కార్యాలయానికి చేరుకొని ఈఈ ప్రతాప్‌సింగ్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో.. మంగళవారం నీటిని విడుదల చేయాలని ఈఈకి సూచించారు. కాగా, ఎమ్మెల్యే వద్ద సరే అని.. రైతులతో వదలమని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు ఈఈని పట్టుబట్టి బల్సుపల్లికి తీసుకువెళ్లి గ్రామంలో ఎండుతున్న పొలాలు చూపించారు. దీంతో ఆయన మంగళవారం సాయంత్రం వరకు సాగునీరు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.



బల్సుపల్లి సమీపంలో వరి పంటలను ఈఈకి చూపిస్తున్న రైతులు

### తాగునీరు లేక ఇక్కట్లు



నాలుగు రోజులుగా గ్రామానికి తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకొని వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలి. లేనిపక్షంలో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తాం.

*- దేవర గోపాల్, సంకాపురం*

### వ్యవసాయ బోరే దిక్కు..



మూడు రోజులుగా తాగునీరు లేకపోవడంతో వ్యవసాయ బోరు నుంచి నీటిని తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి దృష్ట్యా రైతులు సైతం బోర్ల వద్దకు రావద్దని రైతులు హెచ్చరిస్తున్నారు. ఇలాగైతే మా పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు.

*- మాదన్న, సంకాపురం*

### సమస్య పరిష్కారానికి కృషి



సంకాపురం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య నా దృష్టికి వచ్చింది. ప్రస్తుతం విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తా. వీలైనంత త్వరగా బోరు మోటరుకు మరమ్మతులు చేయిస్తాం.

*- వెంకటయ్య, ఎంపీడీవో, అయిజ మండలం*

# తాగునీటి కోసం చందాలు

- సంకాపురంలో నాలుగు రోజులుగా మరమ్మతులకు నోచుకోని బోరు మోటరు
- పట్టించుకోనిఅ ధికారులు
- రిపేర్ కోసం ప్రతి ఇంటికీ రూ.200 చొప్పున వసూలు చేస్తున్న వైనం



బోరు మోటర్‌మ రమ్మతుకో సం చందాలు వసూలు చేస్తున్న ప్రజలు



బైక్‌పై నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్తుడు

అయిజ రూరల్, మార్చి 18 : మండలంలోని సంకాపురం గ్రామంలో తాగు నీటి బోరుమోటర్ పాడవ్వడంతో తాగునీటి కొరత ఏర్పడింది. దీంతో నాలుగు రోజులుగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో బోరు మరమ్మతును అధికారులు పట్టించు కోకపోవడంతో గ్రామస్తులే చందాలు వేసుకొని మోటర్ మరమ్మతులు చేయించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు సోమవారం ఇంటింటికీ తిరిగి ఇంటికి రూ. 200 చొప్పున చందాలు వసూలు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి నిధులు లేక అధికారులు సైతం మరమ్మతు పనులకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఎండలు అధికం కావడంతో తాగునీటి కోసం ప్రజలు తంటాలు పడుతున్నారు. గ్రామానికి మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసినా పెద్దగా ఫలితం లేకపోయింది. దీంతో బోరునీటితోనే ప్రజలు అవసరాలు తీర్చుకుంటున్నారు. పదిరోజుల కిందట బోరు మోటర్, స్టార్టర్ కాలిపోగా గ్రామంలోని ప్రజలు, యువకుల ద్వారా విరాళాలు సేకరించి మరమ్మతులు చేయించారు. వారం రోజులు పనిచేసిన మోటర్ మళ్లీ కాలిపోయింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో తిరిగి రెండో సారి గ్రామంలో ఇంటింటికీ తిరిగి రూ. 200 చొప్పున వసూలు చేస్తున్నారు. కొంత మంది పేదవారు డబ్బులు ఇచ్చేందుకు ఇబ్బంది పడుతూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా గ్రామంలో తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామ శివారులోని వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తూ ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. వేసవి దృష్ట్యా రైతులు సైతం గ్రామస్తులకు తాగునీరు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై సోమవారం పంచాయతీ కార్యదర్శిని కలిసి ఆరా తీయగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాలేదని తెలిపారు.



### రంజాన్ వేళలు..

ఇఫ్తార్ (మంగళ) : 6:34
సహార్ (బుధ) : 5:01

# సజావుగా..

- ప్రారంభమైన 'పది' పరీక్షలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 232 కేంద్రాలు..
- 45,063 విద్యార్థులకు గానూ 44,920 మంది హాజరు

పదో తరగతి పరీక్షలు సోమవారం ఉదయం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 232 కేంద్రాల్లో ప్రారంభమయ్యాయి. మొత్తం 45,063 మంది విద్యార్థులకు గానూ 44,920 మంది హాజరుకాగా 143 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు విద్యార్థులు తల్లిదండ్రులు, వారి బంధువులతో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు. కేంద్రాలను ఆయా జిల్లాల కలెక్టర్లు, విద్యాధికారులు, స్క్వాడ్స్ తనిఖీ చేశారు. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అరగంట ముందు నుంచే అనుమతించారు. ప్రతి ఒక్క విద్యార్థిని ఉపాధ్యాయులు తనిఖీ చేశాకే లోపలికి పంపించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించడంతోపాటు వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి, పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించారు. అలాగే సమీపంలోని జిరాక్స్ సెంటర్లు అన్ని బంద్ చేశారు. మొదటి రోజు ప్రశాంతంగా పరీక్షలు జరిగినట్లు విద్యాధికారులు వెల్లడించారు. దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన కురుమ హన్మంతు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించినా బాధను దిగమింగుకొని అతడి కుమారుడు అజయ్ పరీక్షకు హాజరయ్యారు. అలాగే శ్రీరంగాపూర్ మండలకేంద్రంలోని పరీక్షా కేంద్రంలో ఇద్దరు విద్యార్థులను అధికారులు డీబార్ చేశారు.

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 18*



వనపర్తి జిల్లాలోని పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సందడి



నాగర్‌కర్నూల్ జిల్లాలో పరీక్షకు వెళ్తున్న విద్యార్థిని